


# పుణ్యఫలం

జాలా నటరాజు

**పశ్చిమాద్రిన ఎర్రని సూర్యుడు కొండ వెనుకకు మెల్లమెల్లగా తప్పుకుంటున్నాడు. గర్భగుడి తలుపులు మూసి తాళం పెట్టి బయటకు రాబోతున్న అవధానిగారికి నెమ్మదిగా మెట్లెక్కుతూ గుట్టపైకి వస్తున్న జానకమ్మ కనిపించింది. ఆశ్చర్యపోతూ చూశారు.**

"ఏమిటి జానకీ ఈ వేళప్పుడు వచ్చావు?" అన్నారు ఎదురుగా వెళ్ళి నవ్వుతూ వచ్చి గుడి మెట్ల మీద కూర్చుంది జానకమ్మ.

"ఏమీ లేదండీ ఇంట్లో పని కాస్త తొందరగా పూర్తయింది. గుట్టమీద చల్లగా వుంటుందికదా కాస్సేపు కూర్చుని పోవచ్చు అని బయలుదేరాను" అంది జానకమ్మ.

అవధాని గారు కూడా జానికమ్మ ప్రక్కగా వచ్చి కూర్చున్నారు.

"ఏమిటో రోజులు మరీ అధ్వాన్నంగా తయారవుతున్నాయి జానకీ. రోజు రోజుకీ ప్రజల్లో భక్తి శ్రద్ధలు తగ్గిపోతున్నాయా అనిపిస్తోంది. ఒక్కో రోజైతే పెట్టిన ప్రసాదం పెట్టినట్లే వుండిపోతోంది. స్వామివారి తీర్థ ప్రసాదాలు పుచ్చుకోవడానికి కూడా వాళ్ళకు తీరిక వుండటం లేదంటే నమ్మూ" అన్నారు విచారంగా అవధానిగారు. అవధానిగారి చేతిలో నిండుగా వున్న ప్రసాదం పొట్లాన్ని చేతిలోకి తీసుకొని కాస్తంత ప్రసాదాన్ని తీసి కళ్ళకద్దుకొని నోట్లో వేసుకుంటూ –

"అది సరే మన గాయత్రి పెళ్ళి మాట ఏమాలోచిస్తున్నారు?" అని అడిగింది.

జానకమ్మ ఆ వేళప్పుడు పనికట్టుకొని వచ్చినప్పుడే అవధానిగారు వూహించారు ఆమె ఎందుకు వచ్చి వుంటుందో! అవును మరి నిరంతరం ఆమె మనసుని దొలిచివేసే సమస్య అది. తనకు గుర్తు చెయ్యడానికే వచ్చి వుంటుందని అనుకున్నారు. 'పిచ్చి జానకీ ఆ విషయాన్ని నువ్వు నాకు జ్ఞాపకం చెయ్యాలా తండ్రిగా నాకు బాధ్యత వుంటుంది కదా' అనుకున్నారు మనసులో.

"ఏమిటి ఆలోచిస్తున్నారు" మళ్ళీ ప్రశ్నించింది జానకమ్మ.

"ఆ విషయాన్ని నేను ఎలా మరిచిపోగలను జానకీ. ఎలా లేదన్నా కనీసం పదివేలైనా చేత్తో పట్టుకుంటేనేగాని అడుగు ముందుకు వెయ్యలేం అదే ఆలోచిస్తున్నా" అంటూ నిట్టూర్చారు అవధానిగారు.

ఆయన బాధపడే తీరు చూసి జానకమ్మకు కళ్ళనీళ్ళ పర్యంతం అయింది. "మీరు బాధపడవద్దు వచ్చే నెలలోనే పుష్కరాలు ప్రారంభమవుతాయి కదా! ఏదో ఆ భగవంతుడు మీకిచ్చిన విద్యను చూపించి నాలుగు రాళ్ళు సంపాదించుకొనే అవకాశం వుంది. ఎంతలేదన్నా పెళ్ళి ఖర్చులలో సగమైనా సంపాదించగలరనే నమ్మకం నాకుంది" అంది జానకమ్మ.

"అలాగే జానకీ నేను తప్పకుండా వెళ్తాను" ఉత్సాహంగా చెప్పారు అవధానిగారు.

"అలాగే వెళ్ళి రండి దాని నెత్తిపై ఆ కాసిని అక్షింతలూ పడిపోతే మనం కాస్త ధైర్యంగా ఉండొచ్చు, అన్నట్టూ యిక్కడి గుడిలో పూజా

కార్యక్రమాలూ అవీ ఎవరు చూస్తారు?" అడిగింది సంశయిస్తూ జానకమ్మ.

"జానకీ మన చంటాడికి ఏదో నాకు వచ్చినదే నేర్పించాను. వాడివన్నీ చూసుకో గలడు" అన్నారు ధైర్యంగా అవధానిగారు.

"మీ ప్రయత్నం మీరు చెయ్యండి ఆ పైన భగవంతుడున్నాడు. వాడెలా జరిపిస్తే అలాగే జరుగుతుంది" అంటూ లేచింది జానకమ్మ. అక్కడి నుండే ఒకసారి దేవుడికి దణ్ణం పెట్టుకొని అవధానిగార్ని అనుసరించింది జానకమ్మ.

ముప్పయ్యేళ్ళుగా అవధానిగారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ ఆ సంసారాన్ని జాగ్రత్తగా నడిపించుకుంటూ వస్తున్నది జానకమ్మ. అవధానిగారికి చాలా కాలం వరకూ సంతానం కలుగలేదు. పెళ్ళయిన పదేళ్ళకు గాయత్రి పుట్టింది. ఆ తరువాత ఒక అబ్బాయి పుట్టాడు. చాలనుకున్నారు జానకమ్మ దంపతులు. అవధానిగారు చాలా సున్నిత మనస్కులు. ఎవర్నీ నొప్పించే మనస్తత్వం కాదు ఆయనది. ఆ మారుమూల గ్రామంలోని చిన్న దేవాలయమే తనకు ప్రాప్తం అనుకున్నారు. అంతటితో సరిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన ధ్యాస అంతా ఒక్కటే. గాయత్రికి పెళ్ళీడు వచ్చింది. సాధ్యమైనంత త్వరలో పెళ్ళి చేసెయ్యాలి. పుష్కరాల మీదే కొండంత ఆశపెట్టుకున్నారు. అనుకున్నట్టుగానే పుష్కరాలు వచ్చేశాయి.

అవధానిగారు కొడుకుని పిలిచి ఆలయంలోని నిత్యకృత్యాలన్నీ వివరంగా చెప్పి ఏ లోటూ లేకుండా చూడమని బాధ్యతను అప్పగించి ఒక రోజు ముందుగానే బయలుదేరారు.

పుష్కరాలకై బయలుదేరిన అశేష జన సందోహం వున్న రైల్లోనే ఎక్కారు. పెట్టెలోని వారందరిలో ఇట్టే కలిసిపోయారు ఆయన! చుట్టూ వున్న ప్రయాణీకులందరికీ పుష్కర ప్రాశస్త్యం గురించి చెప్పసాగారు.

"గురుడు సింహరాశిని చేరిన కాలాన్ని పుష్కరకాలం అంటారు. అదీ పన్నెండు సంవత్సరాలకొకసారి వస్తుంది. ఈ పుష్కరకాలంలో పుష్కరుడు సమస్త దేవతలతోనూ కలిసివచ్చి ఈ పవిత్ర గోదావరి నదిలో నివసిస్తాడు. దేశంలోని సమస్త పుణ్య నదుల శక్తులన్నీ వచ్చి ఈ నదిలో కలుస్తాయి. ఈ పుష్కర కాలంలో పవిత్ర గోదావరి నదిలో స్నానం చెయ్యటం వలన సమస్త పాపాలు తొలగిపోయి గోదానమూ, అశ్వమేధయాగమూ చేసిన ఫలం లభిస్తుంది. ఈ పుష్కర కాలంలో నదీ స్నానం తరువాత జపాలు, దానాలు చేసి పితృ దేవతలకు శ్రాద్ధపిండాలు వేయడం మన ఆచారం" అనర్గళంగా ఆయన వివరించి చెపుతూంటే అంతా భక్తిశ్రద్ధలతో విన్నారు. ఆయన ముఖంలో వెలిగిపోతున్న తేజస్సుకు అబ్బురపడుతూ చేతులెత్తి నమస్కరించారు కొందరు.

రాజమండ్రి రానే వచ్చింది. స్టేషను ప్రాంతమంతా భక్తులతోనే క్రిక్కిరిసిపోయింది. అతి కష్టం మీద స్టేషను బయటికి వచ్చిపడ్డారు అవధానిగారు.

నగరంలో గోదావరి గట్టు ప్రక్కన వున్న ఒక సత్రంలో చోటు సంపాదించారు అవధానిగారు. ఆయనలాగే యితర ప్రాంతాల నుండి వచ్చిన మరో పదిమంది పురోహితులు కూడా అక్కడ చేరారు. స్థలం బాగానే కుదిరిందని సంతోషించారు. వివిధ ప్రాంతాల నుండీ జనం చేరుకోవడంతో నగరం అంతా క్రిక్కిరిసిపోయింది. అన్ని ఏర్పాట్లూ చక్కగా చేశారు. స్థానిక ప్రభుత్వ అధికారులు, పోలీసులు, కాలేజీ విద్యార్థులూ, స్వచ్ఛంద సేవాసంస్థల కార్యకర్తలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. భక్తులు ఉత్సాహంగా స్నానాలకై బారులు తీర్చి నిలుచున్నారు. పట్టణంలో స్థానికంగా పలుకుబడి వున్న కొందరు పురోహితులు ఆ ప్రాంతానికి అలవాటుపడ్డ మరి కొందరు చొరవగా స్నాన ఘట్టాలలోనికి ప్రవేశించి భక్తులచే పుష్కర స్నానాలు చేయిస్తున్నారు. అది చూసి యితర ప్రాంతాల నుండి వచ్చిన పురోహితులు కూడా అత్యంత ఉత్సాహంతో స్నాన ఘట్టాలలోనికి ప్రవేశించి పాతవారితో పోటీ పడసాగారు. ఫలితంగా తొక్కిసలాట ఎక్కువైంది. భక్తులు అటూ యిటూ కదలడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. అది చూసి పోలీసులు రంగంలోకి దిగారు. గుర్తింపు కార్డులు వున్నవారికి మాత్రమే లోనికి రానిచ్చారు. గుర్తింపు కార్డులు లేనివారందర్నీ స్నానఘట్టాల నుండి ఒక్కొక్కరినీ బలవంతంగా గట్టుపైకి ఎక్కించేశారు. అవధానిగారికి ఇదంతా అయోమయంగా కనిపించింది. ఆయన ఎన్నో ఆశలు పెట్టుకొని పుష్కరాలకు వచ్చారు. అనుకున్నది ఒకటైతే జరుగుతున్నది మరోలా వుంది. ఆ రోజు సాయంత్రం దూరం నుండి వచ్చిన పురోహితులందరూ కలిసి ఒక చోట సమావేశమయ్యారు. ఒక వినతి పత్రాన్ని తయారుచేసి సబ్ కలెక్టరుగారికిచ్చారు. మరుసటి రోజే సబ్ కలెక్టరుగారు వారందరికీ గుర్తింపు కార్డులు అందజేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పురోహితులకూ అవకాశం వచ్చింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన పురోహితులందరికీ స్వేచ్ఛను కలుగచేశారు. వారికి సదుపాయం కలిగేలా చూడమని స్వచ్ఛంద సంస్థలను కోరారు. రెండవ రోజుకుగానీ అవధానిగారికి తన వృత్తిని చేపట్టే అవకాశం కలుగలేదు.

యథాశక్తి ఓపిక తెచ్చుకుని తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించసాగారు. రోజు రోజుకీ యాత్రికుల సంఖ్య పెరిగిపోతున్నది. పురోహితులందరికీ చేతినిండా పని దొరికింది. కానీ మంది ఎక్కువైతే మజ్జిగ పలచబడిందన్నట్లుగా వూహించని సంఖ్యలో అనేక ప్రాంతాల నుండి పురోహితులు రావడంతో ఆదాయం కొంత తగ్గినమాట నిజం. వయసులో వున్న పురోహితులైతే ఉత్సాహంగా అటూ ఇటూ తిరుగుతూ భక్తుల్ని రాబట్టుకుంటూ బాగానే సంపాదిస్తున్నారు. అవధానిగారిలాంటి వయసు మళ్ళినవారైతే ఎక్కువగా తిరగలేక పోతున్నారు. వయసును బట్టి గౌరవించే కొందరు భక్తులు అవధానిగారిలాంటి వాళ్ళను వెతుక్కుంటూ

## పూజ చేసే విధానాలు



మనం చేసే పూజలు నాలుగు విధాలు.

**బాహ్యపూజ :** ఇళ్ళల్లో, దేవాలయాలలో చేసే పూజ ఈ కోవకు చెందుతుంది. అనేక మంత్రాలు, క్రియలతో కూడుకుని వుంటుంది.


**మానస పూజ :** బాహ్యంగా చేసే క్రియలను, ఉపచారాలను మానసికంగా చేయడం, ఇష్టదైవ మంత్రాన్ని జపిస్తూ, ఇష్ట దైవ దివ్యరూపాన్ని స్మరించడం.

**స్తోత్రం :** స్తుతి, భజన వంటి వాటి ద్వారా భగవంతుని ఆరాధించడం.

**కైంకర్యం :** దేవాలయాలలోనూ, ఇతర స్థలాలలోనూ భగవత్సేవ ఒనరించడం, చేసే పనుల్ని భగవంతుని సేవగా భావించి నిర్వర్తించడం.

అందుచేత 'పూజ' అంటేభగవంతునికి మన సర్వస్వాన్నీ సమర్పింప మనలను ఆయత్తం చేసుకున్న ఒక మనోపరిపక్వత స్థితిగా పేర్కొనడమే. – డి.సి.వి.

## రామేశ్వరం వెళ్ళినా... వింత విడాకులు



బికర్ మెల్హెమ్ అనే ఒక జోర్డానియ దేశస్థుడు కొన్ని నెలలుగా ఇంటర్‌నెట్ ద్వారా ఒక మహిళతో ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా ప్రేమకలాపాలు కొనసాగించాడట. చివరికి ఒక రోజు ప్రేమికులిద్దరూ బస్ స్టేషనులో ప్రథమంగా కలుసు కున్నప్పుడు అతను తెలుసుకున్నదేమంటే తన ఇంటర్ నెట్ ప్రియురాలు ఎవరోకాదు తన భార్య సానాయేనని. వెంటనే బకర్‌కి కోపమొచ్చి తన మత సిద్ధాంతం ప్రకారం 'తలాక్' అని మూడుసార్లు అరిచి సానాతో విడాకులు పొందాడట. సానా మాత్రం దీనికి బదులుగా బకర్ అబద్ధాలకోరని పెద్దగా అరిచి స్పృహ తప్పి పడిపోయిందిట పాపం. ప్రథమంగా ఇంటర్‌నెట్‌లో బకర్ అద్‌నాన్‌గా ఆమె పెళ్ళికాని మహిళ జమీలాగా ఒకరికొకరు పరిచయం చేసుకున్నారట.

**- వి.కె. మోహన్**

వచ్చి వీరితో కార్యక్రమాలు జరిపించు కుంటున్నారు. వృద్ధులకు కూడా బాగానే గిట్టుబాటవుతున్నది.

ఆ రోజు సాయంత్రం భోజనం చేసి కొంచెం సేపు విశ్రాంతి తీసుకోవడానికై సత్రానికి వచ్చారు అవధానిగారు. పుష్కరాలు ముగియడానికి ఒక రోజు వ్యవధి మాత్రమే వుంది. ఆ రోజు సంపాదన లెక్క చూసి సత్రం గుమాస్తాకిస్తూ "రాంబాబుగారూ నా లెక్క యివ్వాల్టికి ఎంతుందో ఒకసారి చూడండి" అని అడిగారు.


"ఐదువేల ఆరు వందలు వున్నాయి పంతులుగారూ" అన్నాడు సత్రం గుమాస్తా రాంబాబు.

"సంతోషం" అంటూ మడతమంచం వాల్చుకొని నిద్రకుపక్రమించబోయారు. భార్య పిల్లలు ఎలా వున్నారో, చంటాడు ఆలయ కృత్యాలన్నీ సరిగా చేశాడో లేదో అనే ఆలోచనలతో సరిగా నిద్రపట్టక అలా గోదావరి గట్టువైపు నడుచుకుంటూ వెళ్ళారు. మెట్లమీద కూర్చుని దూరంగా కనిపిస్తున్న రోడ్ కం రైలు బ్రిడ్జిపై వెలుగుతున్న లైట్లు వైపు చూస్తూ ఉండిపోయారు చాలాసేపు. గట్టు అంచున దబ్బుమని ఏదో పడిన శబ్దం వినిపించింది. ఉలిక్కిపడి చూసేసరికి సన్నని వెలుతుర్లో ఎవరో నీటిలో పడి కొట్టుకుంటున్నట్టు కనిపించింది. ఆ ఆకారాన్ని ఒక స్త్రీగా గుర్తించారు అవధానిగారు. ఆయనకు ఎక్కడలేని శక్తి వచ్చింది. మరేమీ ఆలోచించకుండా ఆయన నీటిలోకి దూకేశారు. అక్కడ ప్రవాహ వేగం అంతగా లేదు. అక్కడే మునకలు వేస్తున్న ఆమెను పట్టుకొని మెట్ల మీదకు చేర్చారు. అంతలో ఒక కుర్రవాణ్ణి వెంటబెట్టుకొని ఒక స్త్రీ కంగారు పడుతూ అక్కడికి వచ్చింది. నీళ్ళోడుతూ కూర్చున్న కూతుర్ని చూసి భోరున ఏడ్చింది.

"దేవుడిలా వచ్చి నా బిడ్డను కాపాడారు బాబూ" అంటూ అవధానిగారికి దండాలు పెట్టసాగింది. ఆమెకు యాభై సంవత్సరాల వయసుంటుంది. ఆమె పరిస్థితులను తల్చుకుంటూ దీనాతిదీనంగా రోదిస్తున్నది.

"లేవండమ్మా నా కూడా రండి" అంటూ ముగ్గుర్నీ సత్రానికి తీసుకు వచ్చారు. ఆయన పంచెలు రెండు ఇచ్చి బట్టలు ఆరపెట్టుకోమన్నారు. మౌనంగా వచ్చి కూర్చున్న ఆ అమ్మాయిని చూసి "ఎందుకమ్మా అంతపని చేశావు?" అని ప్రశ్నించారు అవధానిగారు. ఆమె మౌనంగా దుఃఖిస్తున్నది. ఆ అమ్మాయి తల్లి ఏడుపునాపి "ఏం చెప్పమంటారు బాబూ వీళ్ళ నాన్నగారు చేనేత పని చేస్తుంటారు. రోజు రోజుకీ మా వృత్తికి ఆదరణ లేకుండా పోతున్నది బాబూ. ఈ వృత్తి చేసి మేము సంపాదించింది కూడా ఏమీ లేదు. పెళ్ళీడు కొచ్చిన కూతురికి ఒక సంబంధం చూసి పెళ్ళి చేశాము. పెళ్లికి కొంత అప్పుచేసి వియ్యంకుడికి కొంత బాకీ పెట్టి ఎలాగో అయిందనిపించాము. పెళ్ళయిన సంవత్సరానికి ఆయన జబ్బుపడి మంచం ఎక్కారు. నా శక్తి కొలదీ నేను పని చేసినా సంసారం గడవటం కూడా కష్టమైపోయింది. ఈ పరిస్థితిలో బాకీ వున్న ఐదు వేలూ పట్టుకొని రమ్మని అమ్మాయిని పంపించేశారు అత్తవారు. ఆయనకు జబ్బు ముదిరిపోయింది. కూతురు కాపురం ఇలా అయిపోయిందనే బెంగతోనే కాలం చేశారు" అలా చెప్తూ కాస్సేపు ఆగి కుమిలి కుమిలి ఏడవసాగింది.

"బాధపడకమ్మా తట్టుకోలేని బాధలు ఎదురైనప్పుడే మనం ధైర్యంగా ఉండాలి." అన్నారు అవధానిగారు. అలా అన్నారేగానీ రేపు తన కూతురికి కూడా ఇలాంటి కష్టమే ఎదురైతే తను తట్టుకోగలడా? జానికమ్మ బ్రతికి వుండగలదా? భగవంతుడా ఈ పేదవాడికి అలాంటి కష్టాన్ని రానీయకు తండ్రీ" మనసులోనే దేవుణ్ణి వేడుకున్నారు అవధానిగారు. ఆమె మళ్ళీ చెప్పసాగింది.



"ఈ రోజు బాధ కలిగి ఏ గోదార్లోనో పడి చస్తే ఈ దరిద్రం బాధ తప్పుతుందే మనకు," అన్నాను. ఏమనుకుందో ఏమో ఇది గట్టువైపు గబగబా నడిచి వెళ్తున్నదని పక్కింటివాళ్ళు చెప్తే పరిగెత్తుకు వచ్చాం. అంతలోనే ఇంత పని చేస్తుందని అనుకోలేదు బాబూ" అంటూ ఘొల్లున ఏడ్చింది ఆ పెద్దావిడ. ఆ కుటుంబ పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్నారు అవధానిగారు. ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా తల వూపి వెళ్ళి గుమాస్తాను నిద్ర లేపారు. ఆయన దాచుకున్న డబ్బులో ఐదు వేలు తీసుకున్నారు.

"అమ్మా ఇదిగో ఈ డబ్బు తీసుకోండి. అమ్మాయిని అత్తవారింటికి పంపించండి. ఏదో నీవు చెయ్యగలిగినంతా నీ వృత్తి చేసుకో, మీ ఇద్దరి ప్రాణాలు నిలబెట్టుకోండి. త్వరలోనే నీ కొడుకు అందివస్తాడు. ధైర్యంగా జీవించండి. నిజానికి నా కూతురికి పెళ్ళి చెయ్యాలనే ఉద్దేశ్యంతో డబ్బు సంపాదించడానికి ఇంత దూరం వచ్చాను. కానీ మీ పరిస్థితి చూశాక నా కూతురి పెళ్ళికన్నా నీ కూతురి కాపురం నిలబెట్టడం ముఖ్యం అనిపించింది. తీసుకోండి" అంటూ అవధానిగారు ఆమె చేతిలో డబ్బు పెట్టారు.

"బాబూ మీరెవరో మాకు తెలియదు. మిమ్మల్ని చూస్తుంటే ఆ దేవుడే దిగి వచ్చి మమ్మల్ని ఆదుకుంటున్నాడేమో అనిపిస్తోంది. మీ రుణం ఎలా తీర్చుకోగలం బాబూ" అంది అవధానిగారి కాళ్ళను స్పృశిస్తూ.


"తప్పమ్మా అలా అనకు, కష్టంలో వున్న నిన్ను ఆదుకోవడం మనిషిగా నా ధర్మం. వెళ్ళండి ధైర్యంగా బ్రతకండి" అంటూ వాళ్ళను సాగనంపారు.

పుష్కరాలు ముగిశాయి. సత్రం దగ్గర ఆ సంఘటన జరిగిన తర్వాత ఎవరో ముఖ్యమైన వ్యక్తులు ధనవంతులు ఆయన ద్వారా పిండ ప్రదానాలు చేయించడంతో మరో రెండు వేలు వరకూ సంపాదించగలిగారు అవధానిగారు.

రైలెక్కి కూర్చున్నారు. స్ఫురద్రూపియైన ఒక యువకుడు వచ్చి ఆయనకు పాదాభివందనం చేశాడు. ఆశ్చర్యంగా ఆ యువకుని వైపు చూసి ఇతన్ని ఎక్కడో చూసినట్లుంది అనుకున్నాడు.

"ఎవరు బాబూ నువ్వు, నిన్నెక్కడో చూసినట్లుంది" ప్రశ్నించారు.

"మీతోపాటు సత్రంలో బసచేసిన పదిమందిలో ఒకణ్ణి అండీ" వినయంగా చెప్పాడు ఆ యువకుడు.



## హెచ్చరికలు!

అశ్మిత్‌పటేల్‌తో కలిసి 'నజర్' సినిమాలో కనిపించబోతున్న పాకిస్తాన్ నటి మీరాకి ఆ దేశం నుంచి గట్టిగానే వ్యతిరేకత ఎదురవుతోంది. మీరా, అశ్మిత్‌తో ఓ ముద్దు సీనులో వున్న కనిపించబోతున్న విషయం తెలిసి 'తమ దేశానికి చెందిన నటి అశ్లీల దృశ్యాల్లో కనిపిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అశ్లీలానికి తాము దూరమని' ఆ దేశంలోని ప్రముఖ నాయకులు హెచ్చరికలు జారీ చేయడంతో పాపం మీరా బిక్కచచ్చిపోయిందట! అయితే భారీ ఎక్స్‌పోజింగ్ వున్న హిందీ సినిమాలు పాకిస్తాన్‌లో ఎలా ఆదరింపబడుతున్నాయన్న సందేహానికి మాత్రం జవాబు దొరకడం లేదక్కడ!

"అవును కదూ.. ఏ వూరు వెళ్తున్నావ్?" అంటూ ప్రక్కన వచ్చి కూర్చోమని సైగ చేశారు.

"మీ వూరి ప్రక్కన వెంకటాపురం మాది. మా నాన్నగారూ వూరి ఆలయంలో అర్చకత్వం చేస్తూండేవారు"

"ఏమిటీ వెంకటావధాని కొడుకువా నువ్వు..? ఆ మధ్య మీ తండ్రిగారు పోయారని విన్నాను" నొచ్చుకుంటూ అన్నారు అవధానిగారు.

"అవునండీ.. ఆయన బ్రతికున్న రోజుల్లో ఎప్పుడూ మీ గురించే చెప్తూ వుండేవారు. కానీ సత్రంలో రాత్రి జరిగినదంతా కళ్ళారా చూశాక మీ మీద గౌరవం ఇంకా పెరిగింది. ప్రస్తుతం నాకు అమ్మ తప్ప ఎవరూ లేరు. నేను కూడా పెళ్ళి చేసుకొని ఒక ఇంటివాణ్ణి కావాలనుకుంటున్నాను. నాకు మీ కుటుంబ పరిస్థితి పూర్తిగా తెలుసు. మీకభ్యంతరం లేకపోతే మీ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకుంటాను" మనసులోని అభిప్రాయాన్ని చెప్పి అవధానిగారి కళ్ళలోకి చూశాడు.

"బాబూ నేను చాలా పేదవాణ్ణి. నువ్వు మా అమ్మాయిని చేసుకున్నా నిన్ను కనీసం సంతోష పెట్టలేని పరిస్థితిలో వున్నవాణ్ణి. అయినా నువ్వు జాతకాలూ అవీ చూసుకోవా?" అడిగారు అవధానిగారు.

"నా భార్యను నేను పోషించుకోగలననే నమ్మకం నాకుంది. నేనేమీ కట్నం ఆశించను. ఈ పుష్కరాల్లో నేను సంపాదించిన ఈ పది వేలూ నా పెళ్ళి ఖర్చులకి సరిపోతాయి. ఇక జాతకాల విషయమంటారా! మన జీవితాలు ఈ దారిద్ర్యంలో మగ్గిపోవడమే ఒక పెద్ద శాపం. ఈ జాతకాలూ అవీ మనల్ని ఉద్ధరిస్తాయనే నమ్మకం నాకు లేదు" అన్నాడు స్థిరంగా.

"తప్పు బాబూ చిన్నవాడివి ఆవేశంలో ఏదో అంటున్నావ్. నిన్ను అల్లుడిగా చేసకోవటం నా అదృష్టంగా భావిస్తాను. ఒకసారి మీ అమ్మగారితో కూడా మాట్లాడి జాతకాలూ అవీ చూశాకే పెళ్ళి ఏర్పాట్లు చేసుకుందాం నా మాట కాదనకు" నచ్చ చెప్తూ అన్నారు అవధానిగారు.

"నన్ను ఆశీర్వదించండి" అంటూ ఆయనకు నమస్కరించాడు. అతని తలపై చెయ్యి పెట్టి మనసులోనే ఆశీర్వదించారు అవధానిగారు.

ప్రపంచంలో సర్వ మతాలూ చాటి చెప్పే ఏకైక సూక్తి ఒక్కటే అది ఆయనకు జ్ఞాపకం వచ్చింది.

"ఆపదలో వున్న నీ తోటి మానవుడికి సహాయపడు

నీ కష్టాలలో ఆ భగవంతుడు నీకు సహాయపడతాడు"

మనసులోనే భగవంతునికి నమస్కరించారు కృతజ్ఞతతో అవధానిగారు. ←